

2న ముఖ్యమంత్రి జిల్లా పర్యటన : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెప్టెంబర్ 2న జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు రూమ్‌లో ముందస్తు ఏర్పాట్లపై ఎస్‌పి అన్బురాజన్, జెసి గణేష్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, పాడా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు.

డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో

ఇష్టారాజ్యం

గతేడాది జులై నుంచి డిప్యూటేషన్లు రద్దు
వర్క్ అలాట్‌మెంట్ ముసుగులో ఉల్లంఘనలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో ఇష్టారాజ్యం నడుస్తోంది. 2022 జులైలో డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జిఒ ఉల్లంఘనకు గురైంది. తాజాగా డిఎంహెచ్‌ఒ కార్యాలయం వర్క్ అలాట్‌మెంట్ ముసుగులో 16 మందిని నియమించింది. వీరిలో ముగ్గురు నుంచి నలుగురు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు డిప్యూటేషన్ వేశారు. వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లపై విధులు నిర్వహించరాదనే ఉద్దేశంతో బాధ్య డిఎంహెచ్‌ఒల నుంచి సర్టిఫై చేయించుకుంది. సర్టిఫై తంతు ముగిసిన వెంటనే జిల్లాలోని 16 మంది ఉద్యోగులను వర్క్ అలాట్‌మెంట్ కింద నియమించారు. వీరిలో బద్వేల్, కొండాపురం, పెండ్లిమర్రి తదితర ప్రాంతాల నుంచి సుమారు నలుగురు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను డిఎంహెచ్‌ఒ కార్యాలయానికి రప్పించారు. వీరిలో గతంలో డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో పని చేసిన ఓ సీనియర్ అసిస్టెంట్ కొండాపురం పిహెచ్‌సికి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. సదరు సీనియర్ అసిస్టెంట్ తరుచూ విధులు గైర్హాజరు కావడంతో ఎఫ్‌ఆర్‌ఎస్ నిబంధనల్ని ఉల్లంఘించడంతో మెమో జారీ చేసినట్లు తెలిసింది. ఇటువంటి సీనియర్ అసిస్టెంట్‌కు జిల్లా ఎఫ్‌ఆర్‌ఎస్ బాధ్యతలు అప్పగించడం విస్మయాన్ని కలిగిస్తోంది. దీనిపై డిఎంహెచ్‌ఒ నాగరాజును సంప్రదించగా స్టాఫ్‌నర్స్ రిక్రూట్‌మెంట్ నిమిత్తం నియమించుకున్నామని చెప్పడంలోని హేతుబద్ధత ప్రశ్నార్ధకంగా మారింది. వర్క్‌అలాట్‌మెంట్ చేసిన జాబితాలోని పేర్లలో నలుగురికి అలాట్‌మెంట్ చేసిన బాధ్యతలకు, స్టాఫ్‌నర్స్ రిక్రూట్‌మెంట్ వ్యవహారాలకు సంబంధం లేకుండా ఉండడం గమనార్హం. కలెక్టర్ జోక్యం చేసుకుని వర్క్ అలాట్‌మెంట్ పేరుతో డిప్యూటేషన్ల జివోను బేఖాతర్ చేయడాన్ని పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

కడప : ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాల నిర్వహణపై కలెక్టర్, జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో కలిసి అన్ని నియోజక వర్గాల సిహెచ్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్ళు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, వాలీ బాల్‌తో పాటు అన్ని స్థాయిల్లో మూడు అదనపు క్రీడలను నిర్వహించనున్నారు. 3 కె మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఆ ప్రాంతంలోని ప్రసిద్ధ సాంప్రదాయ ఆటలను, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తామని చెప్పారు. క్రీడాకారులు స్వచ్ఛందంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పాడా ఓఎస్‌డి అనిల్ కుమార్, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నియోజక వర్గాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

చింతకొమ్మదిన్నె : చదువుతోపాటు ఆటపాటలు క్రీడలు ముఖ్యమేనని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అన్నమాచార్య కళాశాలలో క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడలకు చేసిన విశేష కృషిని కొనియాడారు, ధ్యాన్‌చంద్ ఒక హాకీ మాంత్రికుడిగా, పద్మభూషణ్ అవార్డు గ్రహీతగా, రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ మేజర్‌గా భారతదేశానికి ఒలింపిక్ క్రీడల నందు వరుసగా బంగారు పతకాలు సాధించారని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, అని విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.



మాసీమబాబును సన్మానిస్తున్న వైసిపి గల్ఫ్ కన్వీనర్ బి.హెచ్. ఇలియాస్

టిటిడి బోర్డు సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి - కడప

వైసిపి గల్ఫ్ కన్వీనర్ బి.హెచ్. ఇలియాస్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియామకమైన ఆర్. వెంకట సుబ్బారెడ్డి (మాసీమ బాబు), సిద్దవటం యానాదయ్య మంగళవారం కడప నగరంలోని నూర్జహాన్ కల్యాణమండపంలో ఘనంగా సన్మానించారు. గల్ఫ్ కన్వీనర్, కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ సంఘం సలహాదారులు గజ్జల నరసారెడ్డి, కడప ఎన్ఆర్ఐ గ్రూప్ సభ్యులు షేక్ అన్సార్ , బాబుబాయ్, షేక్ గయాజ్, షేక్ ఉస్మాన్, ఎర్రు మల్లికార్జున రెడ్డి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ జిలాన్, యం . హనుమంతు, రాజాసాబ్, అబ్దుల్ రౌఫ్ , ఫారూఖ్, ఎన్ ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన మాసిమా బాబు మంగళవారం ఆయన నివాసంలో వైసిపి కడప నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి విశ్వగుచ్చం అందజేసి చాలువాతో సన్మానించారు. అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ బాష, పాల్గొన్నారు. **కడప అర్బన్ :** అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఉన్నత పదవులు దక్కుతాయని పవన్ కన్స్ట్రక్షన్స్ ఆమంచి నాగరాజు అన్నారు. మంగళవారం టిటిడి బోర్డు మెంబర్ గా నియమితులైన మాసిమబాబును ఆయన నివాసంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రూక అశోక్ రెడ్డి, సుబ్బన్న పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో క్రీడాకారుల ప్రతిభ

కడప : వెంకటగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో కడపకు చెందిన చెస్ క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఓపెన్ విభాగంలో గుణవర్ధన్ ఏడు రౌండ్లకు 5 పాయింట్లు సాధించి 19వ స్థానంలో నిలిచాడు. ఏడు రౌండ్లకు 5 పాయింట్లు సాధించిన తేజోమయి, లక్ష్మీ మను శ్రీ, అమీనా బెస్ట్ వైఎస్ఆర్ జిల్లా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. మహిళల విభాగంలో రెండవ స్థానాన్ని తబసుం సాధించింది. స్పందన 4 పాయింట్లు, భద్ర 4 పాయింట్లు, సాహితీ 2 పాయింట్లు సాధించారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్ వీరిని బహు మతులను అందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనపరచడం పట్ల జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ అనీస్ దర్బారి ఆనందం వ్యక్తం చేశారు.

మహిళల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

ప్రజాశక్తి-కలసపాడు

మహిళల సంక్షేమమే టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు లక్ష్యమని తెలుగు మహిళ కడప పార్లమెంట్ విభాగం అధ్యక్షులు సుధారాణి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హబీబున్నీషా, బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు మాచుపల్లి లక్ష్మిదేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లె, ఎగువరామాపురం ఎగువతములపల్లి ముసలరెడ్డిపల్లి గ్రామాలల్లో మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళల సంక్షేమానికి పాటు పడతారన్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మిని మేనిఫెస్టోలో మహిళల సంక్షేమానికి పలు సంక్షేమ పథకాలను పొందుపరచారన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమ్మ సారధ్యాన బద్వేలులో టిడిపి అభ్యర్థి విజయానికి పాటుపడదామన్నారు. కార్యక్రమంలో తెలుగుమహిళ నాయకులు కౌన్సిలర్ మిత్తికాయల సునీత, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు, మండల తెలుగు యువత యూత్ లీడర్ దుగ్గిరెడ్డి రామకృష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీను, నాగేంద్ర, వెంకట సుబ్బారెడ్డి, ఆదిలక్షమ్మ పాల్గొన్నారు.

నాడు-నేడు పెండింగ్ పనులపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

బడి ఈడు ఉన్న ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించి, చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాడు-నుడు పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి 'నాడు నేడు' ఫేస్-2 పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే దాదాపు పూర్తి చేశామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పేరెంట్ కమిటీ అకౌంట్లలో నిధులు కూడా సమృద్ధిగా ఉన్నాయని సంబంధిత నిధులను వెచ్చించి ఆయా పాఠశాలల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ఇంజనీరింగ్ అధికారులు, ఎంఇఒలు ప్రతిరోజు 5 పాఠశాలలను పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే సీడీపీవోలు కూడా వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన నైతిక బాధ్యత ఎంఇఒలదే అని సూచించారు. పిహెచ్‌సి వైద్యుల ద్వారా ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఇఒ రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పివో డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ పంచాయతీరాజ్, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్‌పి అన్బురాజన్

పెండింగ్ కేసులను పూర్తి చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్‌పి అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహన దారులను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్‌పి(అడ్మిన్) తుషార్ డూడి, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు పాల్గొన్నారు.

పిఎన్‌డిటి యాక్ట్‌పై అవగాహన అవసరం


ప్రజాశక్తి-కడప సిటీ

పిఎన్‌డిటి యాక్ట్-1994 పై అవగాహన అవసమని డిప్యూటీ డెమో రమణమ్మ పేర్కొన్నారు. మంగళవారం వేముల కెజిబివి విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమేనన్నారు. స్త్రీ పురుషుల మధ్య వివక్షత ఉండరాదని, పుట్టబోయే బిడ్డ ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి విద్యార్థులకు వివరించారు .లింగ నిర్ధారణకు మహిళలు కారణం కాదన్నారు. స్కాన్ సెంటర్‌ను రెండు నెలలకు ఒకసారి ప్రోగ్రాం ఆఫీసర్స్ ద్వారా తనిఖీ చేస్తున్నారన్నారు. డేకాయ్ ఆపరేషన్ల ద్వారా ఎవరైనా లింగ నిర్ధారణకు ప్రయత్నిస్తే శిక్షార్హులుగా చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ శారద, టీచర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ కళ్యాణి , ఆరోగ్య కార్యకర్త అశ్విని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

నగర పాలక సంస్థ మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ ఒక్కల్ పేటలో నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా మైనార్టీ కన్వీనర్ స్కూల్ హెడ్ టీచర్ ఎస్. నజీబుల్లా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో బాగా కష్టపడి, ఇష్టపడి చదివి క్రీడల్లో తమ నైపణ్యాభివృద్ధి చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. తమకు ఇష్టమైన క్రీడలో నైపుణ్యంతో ఉన్నత స్థాయికి ఎదిగాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు చేస్ గేమ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెస్ క్రీడపై అవగాహన కల్పిస్తున్న నజీబుల్లా

వ్యవహారిక భాషా పితామహుడు 'గిడుగు'

ప్రజాశక్తి - కడప

గ్రాంధిక భాషలో కఠినంగా ఉన్న తెలుగు వచనాన్ని వ్యవహారిక భాషలోకి తీసుకొని వచ్చి భాషలోని అందాన్ని వెసులుబాటును లోకానికి అందజేసిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి అని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి సంస్మరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాష దినోత్సవం గా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్

తెలుగు భాషా ప్రేమికుడు భాషా సామాజిక సంస్కర్త గిడుగు రామ్మూర్తి అని ప్రముఖ న్యాయవాది అమీన్ పీరా అన్నారు. మంగళవారం నాగరాజపేటలోని నగరపాలక ఉన్నత పాఠశాల లో ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని రాయల్ కరీం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆర్ట్స్ కళాశాలలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గత ఆరు రోజులపాటు నిర్వహించిన తెలుగు భాష వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపల్ ఎం. రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సుందరేశ్వర రావు, అధ్యాపకులు హజరత్ అయ్యా, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాజీవ్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

కడప అర్బన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గిడుగు రామమూర్తి జయంతి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్ మాట్లాడుతూ గిడుగువారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుందని పేర్కొన్నారు. అతని రచనా వైవిద్యం, వైశిష్ట్యంతో పుష్టిచేకూరిందని పేర్కొన్నారు. మన మందరం తెలుగు భాషా అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస చారి, జిల్లా కేంద్ర గ్రంథా లయ సిబ్బంది బాబ్జి, సుబ్రమణ్యం,రమణ,శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట తెలుగు అధ్యాపకురాలు, వసంత కుమారి గిడుగు రామ్మూర్తి గురించి విశదీకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లూర్దు య్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : తెలుగు భాషోద్ధరణకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషి ఎనలేనిదని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గిడుగు చిత్ర పటానికి తులసిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో బాలికల, బాలుర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నారాయణమ్మ, భారతి, తెలుగు అధ్యాపకులు చెరుకూరి శ్రీనివాసులు, ఉషారాణి, శేష శైలజ, శారదాదేవి, కృష్ణవేణి, ఆవుల వెంకట్, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వేమయ్య, బాలం సుబ్బరాయుడు రామకృష్ణ, నిసార్తో అహమ్మద్బా, ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు పద్మజ అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు, తెలుగు సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు తవ్వా ఓబులరెడ్డి మాట్లాడుతూ మాతృభాషను విస్మరిస్తే తమ తల్లిని విస్మరించినట్లే అన్నారు. కార్యక్రమంలో ఆవుల శ్రీనివాసులు, తెలుగు ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, చౌడేశ్వరి, ఉపా ధ్యాయులు ఎల్.సూర్యానారాయణరెడ్డి, రామ్మోహన్, ప్రకాశ్, ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి, హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ప్రముఖ కవి జింకా సుబ్రమణ్యం, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులరెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ వాడుక భాషను వేడుక భాషగా చేసిన మహనీయుడు గిడుగు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ భాగ వతార్ యడవల్లి రమణయ్య, భాష ప్రేమికులు హరి, వెంకటేష్ పాల్గొన్నారు.

క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి : డిఎంహెచ్‌ఒ



5కె రన్‌ను ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకుని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఒ నాగరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సోసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ, జిల్లా క్రీడా శాఖ వారు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని మహావీర్ సర్కిల్ నుంచి 5కె రన్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు, జిల్లా క్రీడ సంస్థ అధికారి సాయిగ్రేసి, జిల్లా యువజన శాఖ కో-ఆర్డినేటర్ మణికంఠ మంగళవారం జెండా ఊపి పరుగు పందెం ప్రారంభించారు. స్త్రీ, పురుష, జిల్లా లోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 200 మంది పై చిలుకు విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక మహావీర్ సర్కిల్ కొత్త కలెక్టరేట్ రోడ్డు నుంచి రిమ్స్ బ్రిడ్జి వరకు, యూటర్న్ తీసుకుని మహా వీర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఇందులో 1, 2, 3 అభ్యర్థులను ఎంపిక చేశారు. వీరితోపాటుగా 9 మందికి ప్రోత్సా హక బహుమతులు అందించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. జిల్లా స్థాయిలో మొదటి 10,000, ద్వితీయ 7,000, తృతీయ 5,000, మిగిలిన వారికి 1,000 అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ యువత హెచ్‌ఐవి/ఎయిడ్స్ బారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ సి సి యూనిట్, జిల్లా విద్య శాఖా, వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది, జిల్లా క్రీడ శాఖా కోచ్ లు 10 మంది పాల్గొన్నారు.

చిన్న చౌక్‌లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో.. జాతీయ క్రీడా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరికృష్ణ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ గౌరవ సూచికంగా ఆయన జయంతిని ఆగస్టు 29న నిర్వహించుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులకు కొన్ని పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సంధ్య రెడ్డి, పిఈటి జయచంద్ర, నాగార్జున, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు హాకీ స్టిక్కులు పంపిణీ

కడప : హాకీ మాంత్రికుడు ట్రిపుల్ ఒలంపియన్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను మంగళవారం ధ్యాన్ చంద్ హాకీ అకాడమీ డైరెక్టర్ సుభాన్ బాష ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో హాకీ క్రీడాకారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని హాకీ క్రీడాకారులకు హాకీ స్టిక్కులను అందజేశారు. ధ్యాన్ చందును ఆదర్శంగా తీసుకొని హాకీలో ఉన్నత స్థాయికి ఎదిగి రాణించాలని క్రీడాకారులకు సూచించారు. 1905 లో ధ్యాన్ చంద్ ఓ పేద కుటుంబంలో జన్మించారని అన్నారు. హాకీ పట్ల ఆసక్తితో దేశానికి మూడు ఒలంపిక్స్ బంగారు పతకాలను ధ్యాన్ చంద్ అందించారన్నారు. హాకీకి వన్నెతెచ్చిన మహానుభావుడని కొనియాడారు. కార్యక్రమంలో కోచ్ కళ్యాణ్, నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు విజయ్, సీనియర్ ప్లేయర్స్ ప్రదీప్, శ్రీనివాసులు, రఫీ, హాసిం, నవాజ్ పాల్గొన్నారు. **వేంపల్లె :** ప్రపంచ హాకీలో లెజెండరీగా నిలిచిన క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అని, అలాంటి గొప్ప క్రీడాకారుడు నేటి యువతరానికి మార్గదర్శకుడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపకులు డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ నాగలక్ష్మిదేవి, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ సుధాకర్, మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ బేగ్ మాట్లాడారు. విద్యార్థులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేష్, నజ్మా, నివేదిత, ఏడుకొండలు, సాయి శ్రీనివాస్, రాజశేఖర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **ఖాజీపేట :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని కడప డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరాజు తెలిపారు. మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో ఉన్న బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కడప డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి ఎంపిడిఒ వీర కిషోర్, కడప ఎంపిడిఒ బీరం శ్రీకాంత్‌రెడ్డి హాజరుయ్యారు. కార్యక్రమాన్ని క్రీడాజ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జాతీయ జెండాను, క్రీడా జెండాను ముఖ్యఅతిధులు ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వివిధ రకాల క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు, వ్యాయామ శిక్షణ ఉపాధ్యాయులు మైదానం చుట్టూ కవాతు నిర్వహించారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యత గురించి యువతలో అవగాహన కలగాలన్నారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల అధినేత సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడారు. వ్యాయామ శిక్షణ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, హాకీ, త్రోబాల్, ఫుట్‌బాల్, రన్నింగ్ రేస్, వాలీబాల్ వంటి పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. వేడుకల్లో డైరెక్టర్ స్వాతిశ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, కాలేజ్ ప్రిన్సిపల్ హేమ్‌చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఖాజీపేట : విజేతలతో బీరం విద్యా సంస్థల సిబ్బంది

బాలల పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - కడప

బాలలకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎం. ప్రదీప్ కుమార్ సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 పై టీం సభ్యులతో మంగళవారం కోర్టులోని న్యాయ సేవ సదన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలకు సంబంధించిన పథకాలు, జీవోలపై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు వారికి సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టా లన్నారు. కార్యక్రమంలో టీం సభ్యులు, న్యాయవాదులు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి

నారాయణ స్కూల్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్‌లో రాఖీ పండుగను పురస్కరించుకుని ముందస్తు వేడుకలను ప్రిన్సిపల్ గీతా ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు రాఖీలతో వచ్చి తోటి విద్యార్థులకు కట్టి రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులతో పండుగల నిర్వహించడాన్ని చూసి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ స్కూల్‌లో చిన్న పిల్లలతో చదువుతోపాటు రోజు ఒక యాక్టివిటీ నిర్వహించి వాళ్ళల్లో ఉత్సాహం పెంచడాన్ని స్వాగతిస్తున్నామని తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రాఖీ వేడుకల్లో చిన్నారులు

బెదిరింపు ధోరణిలో స్టోర్ డీలర్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అంగన్వాడీ కేంద్రాలకు అందించవలసిన బియ్యం, కందిపప్పు, నూనె ఇవ్వకుండా స్టోర్ డీలర్లు బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని మంగళవారం స్థానిక తహశీల్దార్ వద్ద వాపోయారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రొద్దుటూరు తహశీల్దార్ నజీర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లా డుతూ ప్రొద్దుటూరు అంగన్వాడీ వర్కర్లకు స్టోర్‌ల ద్వారా సరఫరా అయ్యే బియ్యం, కందిపప్పు, నూనె అలాట్మెంట్ అయిన విధంగా తమకు సరఫరా చేయడం లేదన్నారు. సూపర్‌వైజర్లు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన వివరాల ప్రకారం తమ రిజిస్టర్‌లో స్టాకును నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారన్నారు. స్టోర్ డీలర్లు తమను బెదిరిస్తున్నట్లు, డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.అంగన్వాడీ కేంద్రాలకు సరిగా సరుకులు సరఫరా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్‌ను కోరారు.



వినతిపత్రం పరిశీలిస్తున్న తహశీల్దార్ నజీర్ అహ్మద్

రేపు సంచారజాతుల మహాసభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 31న రాజమహేంద్రవరంలో జరగనున్న సంచార జాతర స్వతంత్ర దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కడప జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్‌కుమార్ కోరారు. కార్యక్రమానికి సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న అధ్యక్షతన మహాసభ జరుగుతుందన్నారు. ఆ మేరకు మంగళవారం ఆయన తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంచారజాతుల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కత్తి విజయ్‌కుమార్ కోరారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో తిరుమలయ్య (గంగిరెద్దుల), కొండయ్య (బేడ బుడగ జంగం), నాగసుబ్బయ్య (దొమ్మర), మేస్త్రీ చెన్నయ్య (యానాది), వెంకటేశు (మొండిబండ) పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వ కంటి వెలుగు పథకాన్ని అవ్వ, తాతలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శ్రీవాణి కోరారు. చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వ్యాప్తంగా కంటి వెలుగు పథకం కింద చికిత్స చేయించుకున్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తుందన్నారు. కంటి అద్దాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఓబులేసు, ఆప్తాలమిక్ అసిస్టెంట్ తేజ్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాకరముగా చేపట్టనున్న 'ఆడుదాం ఆంధ్ర' పోటీలకు ఆసక్తిగల క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. అక్టోబర్ 2 నుండి పట్టణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు ప్రభుత్వం తరపున నిర్వహించనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలు ఉన్నాయన్నారు. 15 సంవత్సరాలు నిండిన ఆసక్తిగల పురుషులు, మహిళా క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. సంబంధిత సచివాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వివరించారు.

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహరరెడ్డి, మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం వారు మునిసిపల్ వైస్‌చైర్మన్ యస్ హాఫీజుల్లా, మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి 30వ వార్డు చెన్నారెడ్డి కాలనీ వార్డు కౌన్సిలర్ షాహిదా, వైసిపి నాయకుడు సిద్దయ్యతో కలసి పర్యటించారు. కాలనీలో వేసిన సిమెంట్ రోడ్లను, భూగర్భ డ్రయినేజీ పనులను పరిశీలించారు. ఇంకా కాలనీలో ఎక్కడయినా రోడు వేయాల్సి ఉంటే తక్షణమే తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడే జరుగుతున్న యుజిడి మ్యాన్‌హోల్స్ శుభ్రం చేయు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంటను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగైన వేరుశనగ పంటకు వరుణ దేవుడు కరుణించకపోవడంతో పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని, బెట్ట నుంచి కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. మండలంలోని నెరుసుపల్లె గ్రామంలో సాగైన వేరుశనగ పంటను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, కెవికె శాస్త్రవేత్త వీరయ్య, డిఎఎటిటి శాస్త్రవేత్త మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పంటను కాపాడుకోవడానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఒ అశోక్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నవత్ బాబు, హెచ్ఒ, ఆర్‌బికె ఇన్‌ఛార్జి, రైతులు పాల్గొన్నారు.

కెసికె నీటి విడుదలలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - చాపాడు

కెసి కాలువకు నీటి విడుదల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ శ్రీశైలం నీటి వాడకాన్ని సరిగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కుందూ నదిలో నీటి ప్రవాహం లేకుండా పోతుందన్నారు. ముందస్తు అవగాహన లేకుండా ఎమ్మెల్యే ఆగస్టు 20 నాటికి నీటిని విడుదల చేస్తామని సూచించడంతో చాలామంది రైతులు వరినారులను సాగు చేసి నష్టపోయారని పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా 45 రోజుల పాటు గ్రామాల్లో ప్రతి గడపకు వెళతామన్నారు. టిడిపి పాలక మండలి నియామకంలో ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించిందన్నారు. కుందూ నది నుంచి చెరువుల ఆయకట్టుకు నీరు అందేలా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్వరుదిన సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు రవిశంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామయ్య, రామసుబ్బారెడ్డి, మధుసూదన్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రామాంజనేయులు, రామ్మోహన్, శ్రీనివాసులు, నాగరాజు, లోకేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్టా సుధాకర్ యాదవ్

ఘనంగా ఆరాధన మహోత్సవం

వేంపల్లె : కత్తులూరు పంచాయతీ పరిధిలోని తాటి మాకులపల్లెలో ఉన్న యోగానంద గురివిరెడ్డి స్వామి ఆశ్రమంలో ఆరాధన మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. జడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, పిపి మోహన్‌రెడ్డి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ ప్రత్యేకపూజలు చేశారు. ఎద్దుల బండలాగుడు పోటీలను జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ ప్రారంభించారు. మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు, నాల్గవ బహుమతిగా రూ.10 వేలు, ఐదవ బహుమతిగా రూ.5వేలు ప్రదానం చేశారు. చెక్క భజన ఆకట్టుకుంది. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆశ్రమ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శిలాఫలకాల ఏర్పాటులో నిర్లక్ష్యం

క్షేత్రస్థాయిలో ఉండాల్సిన బోర్డులు రోడ్డుపై ప్రత్యక్షం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద చేపట్టిన ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి శిలాఫలకం ఏర్పాటు చేయాల్సి ఉంది. సింహాద్రిపురం మండలంలో ఈ శిలాఫలకాలు క్షేత్రస్థాయిలోనే చేసిన పనుల వద్ద కాకుండా రోడ్డుపైనే కనిపిస్తుండడం విశేషం. మండల పరిధిలో దాదాపు 20 పంచాయతీల్లో ఉపాధి హామీ ద్వారా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్నారు. 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించి దాదాపు 1000కి పైగా పనులు చేపట్టారు. వీటికి సంబంధించి ప్రతి పనికి రూ.750 నుంచి రూ.3000 వరకు శిలాఫలకాల ఏర్పాటుకు నిధులు విడుదలవుతాయి. ఈ నిధులు గుడ్ గవర్నమెంట్ ఇన్సెంటివ్(జిజిఐ) కింద మండల స్థాయిలోని ఉపాధి హామీ ఎపిఒ, ఇసి జాయింట్ అకౌంట్‌కు జమ చేస్తారు. ఈ నిధులతో శిలాఫలకాలకు కొన్ని వాటిని కడప స్లాబ్స్(నల్ల బండలు)పైన ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను రాయించాలి. ఇలా రాయించిన కడప స్లాబ్స్‌ను క్షేత్రస్థాయిలోని పనుల వద్ద ఏర్పాటు కావాల్సింది. అయితే క్షేత్రస్థాయిలో ఆ విధంగా జరగడంలేదని ఆరోపణలున్నాయి. మండల పరిధిలోని సింహాద్రిపురం-పులివెందుల ప్రధాన రహదారిలో రోడ్డు పక్కనే ఈ శిలాఫలకాలు కనిపిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారిలోని ఈ శిలాఫలకాలకే దిక్కు లేకపోతే మారుమూల గ్రామాలలో వీటి సంగతి దేవుడెరుగనే పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం వీటి నిర్వహణకు ఒక్కో శిలాఫలకానికి దాదాపు రూ.వెయ్యిపైనే ఖర్చు చేసింది. ఇలా మండల వ్యాప్తంగా దాదాపు వందలలో శిలాఫలకాలు గ్రామాలలోని ఇళ్ల వద్ద, రోడ్డు పక్కన పడేశారు. వీటిని క్షేత్రస్థాయిలోని అభివృద్ధి పనుల వద్ద ఏర్పాటు చేసినట్లు బిల్లులు చేసుకున్నట్లు తెలుస్తోంది. మండల పరిధిలో ఏర్పాటుకు నిధులు భారీ ఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై ఎపిఒ వెంకట సుబ్బమ్మను వివరణ కోరగా.. సోషల్ ఆడిట్ టీంను అడగండి. మాకేం తెలియదని సమాధానం ఇచ్చారు. ఇసి ప్రసాదరావును అడగ్గా క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయని వాటికి బిల్లు రికవరీ చేస్తామని తెలిపారు.



సింహాద్రిపురం-పులివెందుల ప్రధాన రహదారిలో ఉన్న శిలాఫలకాలు

విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విద్యార్థి సంగ్రామ స్కూటర్ యాత్ర' మంగళవారం జమ్మలమడుగు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్ పాత బస్‌స్టాండ్ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సగిలి రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు గండి సునీల్‌కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరివిజయ్, సిపిఎం శివనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ విద్యారంగాన్ని పెంచి పోషిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం ప్రమాదకరమని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో శరవేగంగా అమలు చేస్తోందన్నారు. సంక్షేమ హాస్టళ్లల్లో రెగ్యులర్ వార్డెన్‌లు లేరని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సదుపాయాల లేమి విద్యార్థులను వేధిస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఉన్నత విద్య నిర్వీర్యమైందన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సైతం సీట్లు అమ్మకానికి పెట్టి పేద, మధ్యతరగతి విద్యార్థులను మెడికల్ విద్యకు దూరం చేస్తోందన్నారు. స్థానికంగా జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. మైలవరం ఐటిఐ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిఒ నెంబర్ 77ను రద్దుచేసి విద్య దీవెన అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సమగ్ర స్కూటర్ యాత్ర బృందం, స్థానిక సిఐటియు నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బండి జకరయ్య

ప్రజాశక్తి - జమ్మలమడుగు

2024 ఎలక్షన్లకు కాంగ్రెస్ పార్టీని జమ్మలమడుగు నియోజకవర్గంలో సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆ పార్టీ జమ్మలమడుగు సమన్వయ కమిటీ కన్వీనర్ బండి జకరయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు అధ్యక్షతన సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం జకరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీని అన్ని విధాలా పటిష్టం చేయడానికి మండలాలు, పంచాయతీల వారీగా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిటీల సభ్యులు నిరంతరం ప్రజల్లో ఉంటూ, అధికార పార్టీని ప్రజల్లో ఎండగట్టాలని ఆయన సూచించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి చెందిందంటే అది కాంగ్రెస్ పార్టీ అధికారంలోనేనని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చేది, తెచ్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని ప్రజలు గుర్తించాలని కోరారు. 2024లో అటు రాష్ట్రంలో ఇటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, సమన్వయ కమిటీ సభ్యులు పుష్పరాజు, సుబ్బారావు, వెంకటస్వామి, మహేష్ నాయుడు, రాజేష్, యేసయ్య, ప్రవీణ్‌కుమార్, ప్రకాశం, ప్రసాద్, కృష్ణఫర్, సునీల్‌కుమార్, పట్నం ఆల్ ఫ్రైడ్, అవిష్య శ్రీనివాసులు, ఎన్‌పుష్పరాజు, జయన్న పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలకు సంబంధించి నిర్దేశాలను నిర్ణీత గడువులోగా అధిగమించాలని కలెక్టర్ విజయ్‌కుమార్‌రాజు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రోడ్లు భవనాల అతిథిగృహంలో పిబిసి, గృహనిర్మాణ, రోడ్లు భవనాలు, మున్సిపల్, తాగునీరు, పంచాయతీ రాజ్ తదితర శాఖలతో ఆయన శాఖల వారీగా పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నవంబర్ నాటికి పూర్తి చేసేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు కృషి చేయాలని సూచించారు. డిసెంబర్ 25న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారని, ఆ పర్యటనలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. పులివెందుల బ్రాంచ్ కెనాల్ లింగాల కుడికాలువ, ఎడమ కాలువల కింద పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపాలన్నారు. కోరుకొండ చెక్‌పోస్ట్ నుంచి అమరావతి జాతీయ రహదారి భూ సేకరణ సత్వరమే పూర్తి చేసి రైతులకు నష్ట పరిహారాన్ని అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధి పనులపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్ రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మాధవ్‌కృష్ణారెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, అన్ని శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి



ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, తప్పుడు కేసులు పెట్టే, నమోదు చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీనివాసులుకు భూపేష్‌రెడ్డి పిఎ నరసింహులుచే వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఇసుక రీచులను సందర్శిస్తే అక్కడ అక్రమంగా ఇసుకను తరలిసున్నారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఏ ఒక్క ఇసుక రీచ్‌కు కూడా అనుమతి లేదన్నారు. అంబవరం ఇసుక రీచ్ వద్ద రెండు వాహనాలను పట్టుకొని వాటి బిల్లులను పరిశీలించగా జెపి వెంచర్స్ వారు అనధికారికంగా మిషన్లను ఏర్పాటు చేసి టిప్పర్లపై ఇసుకను తరలిస్తున్నారన్నారు. అక్కడి వాహనాల తాళాలను తీసుకొని అక్కడే ఉన్న ఏఎస్ఐ మురళి యాదవ్‌కు ఇచ్చి తిరిగి వస్తూ ఉండగా వైసిపి నాయకులు ఎమ్మెల్యే బామ్మర్ది ధీరజ్‌రెడ్డి మా వాహనాలకు అడ్డంగా వాహనాలు నిలిపి అడ్డుకున్నారని తెలిపారు. పరుష పదజాలంతో మాట్లాడి, తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడతామని హెచ్చరించారని ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒను కోరారు. ఇసుక రీచ్‌కు సంబంధించిన వారిని కూడా పిలిపించి మాట్లాడాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ జేపీ వారిని పిలిపించి వివరాలను పూర్తిగా తెలుసు కుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పొన్నతోట శీను పాల్గొన్నారు.

ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండరాదు

- ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఒకే వ్యక్తికి రెండు ప్రదేశాల్లో ఓటు హక్కు ఉండరాదని జమ్మలమడుగు ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక తన కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీలు, సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, బిఎల్‌ఒలు ఎక్కడైనా అవకతవకలు చేస్తే తమ దృష్టికి తేవాలన్నారు. బిఎల్‌ఒలు ఏ ఒక్క ఇల్లు కూడా వదలరాదన్నారు. పోలింగ్ స్టేషన్స్‌పై నిఘా ఉంచి అవి ఎలా ఉన్నాయో చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే పని చేయాలన్నారు. తహశీల్దార్, బిఎల్‌ఒల వెంబడి వాలంటీర్లు తిరగరాదన్నారు. ఇప్పటివరకు 3127 మంది కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. 1543 మంది ఓట్లను చనిపోయిన, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారినవారిగా గుర్తించామన్నారు. 1200 మంది ఓటర్లు సవరణల కోసం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు గుర్రప్ప, రఫీ, ఎలక్షన్ కమిషన్ మస్తాన్‌వలి, వేణుగోపాల్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి హైదరాబాదు వాస్తవ్యులు తొండూరు మండలం టి.తుమ్మలపల్లె అమ్మిరెడ్డి సిద్ధారెడ్డి వారి ధర్మపత్ని నాగలక్ష్మి లక్ష 116 రూపాయలు విరాళం ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. ఆలయ అర్చకులు కేసరి రాజారాం స్వాములు దాతలకు స్వామివారి చిత్ర పటం ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు.



స్వామి పటం అందుకుంటున్న దాతలు

సమస్యల పరిష్కారంలో ముందుంటా

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మూడవ సచివాలయానికి సంబంధించి కానపల్లె ప్రకాష్ నగర ప్రాంత వాసుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం కొత్తపల్లి పంచాయతీలోని ప్రకాష్ నగర్ మూడవ సచివాలయంలో ఆ ప్రాంత వాసుల సమస్యలను ఆయన సానుకూలంగా విని స్పందించారు. పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలన్నారు. ప్రకాష్ నగర్, వివేకానందనగర్ తదితర ప్రాంతాల్లో కాలువలు లేవని, ప్రమాదం ఉందని ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వచ్చే వారంలో ఆ ప్రాంతాల్లో పరిశీలించి ఏఏ ప్రాంతాల్లో కాలువలు అవసరమో ఏర్పాటు చేస్తానన్నారు. పూసల కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, నాయకులు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ గురుమోహన్ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే రాచమల్లు

నందమూరి హరికృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి ఆవిర్భావ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు తనయుడు నందమూరి హరికృష్ణకు మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యవర్గ మాజీ కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఘన నివాళి అర్పించారు. మండలంలోని తన స్వగ్రామం దుంపలగట్టులో ఆయన హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్మారక నాణెంను కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా విడుదల చేయడం హర్షణీయమన్నారు. ఇది కేవలం ఎన్టీఆర్‌కు దక్కిన గౌరవం కాదని, యావత్ తెలుగు జాతికి దక్కిన అపూర్వ గౌరవమని కొనియాడారు. నందమూరి హరికృష్ణ తాను తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గంలో కలిసి పని చేశామని తెలిపారు. ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వాలని రెడ్యం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, భూమాయపల్లి మాజీ సర్పంచు కొంగాని రామాంజనేయులు యాదవ్, నాయకులు రెడ్యం నాగేశ్వర్‌రెడ్డి, దాసరి బాల యాదవ్, తుమ్మల రామసుబ్బారెడ్డి, తప్పెట కృష్ణారెడ్డి, నందిరెడ్డి నాగశివారెడ్డి, పిట్టు ఓబులేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఓటర్ కార్డ్‌కు ఆధార్, మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఓటర్ కార్డుకు ఆధార్, మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీపతి శ్రీనివాసులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్, మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం లేఖ రాశారు. ఆ మేరకు ఆయన విలేకరులకు తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం వల్ల బోగస్ ఓట్లను అరికట్టవచ్చని, అలాగే మొబైల్‌ను అనుసంధానం చేయడం వల్ల ఓటర్లకు మెసేజ్ పోతుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఆధునిక వైద్యానికి క్యాంబెల్ ఓ చిరునామా

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆధునిక వైద్యానికి క్యాంబెల్ ఆసుపత్రి ఓ చిరునామా వంటిదని మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌతమబోయిన గురుమూర్తి యాదవ్ అన్నారు. స్థానిక వైద్యశాలలో మానవ హక్కుల సంఘం తరపున క్యాంబెల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆగస్టీన్ రాజును సన్మానించారు. ఈ సందర్భంగా గురుమూర్తి యాదవ్ మాట్లాడుతూ క్యాంబెల్ ఆస్పత్రి పెద్దాసుపత్రిగా ప్రజలకు సుపరిచితమైందన్నారు. అదే పేరును కొనసాగిస్తూ ఆధునిక వైద్య సేవలను నియోజకవర్గంలోని రోగులకు అందజేస్తూ అగస్టీన్ రాజు గౌరవం పొందడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం డాక్టర్ అగస్టీన్ రాజు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ నిరంతరం వైద్య సేవలు అందించడంలో తమ వైద్యశాల ముందుంటుందన్నారు. తమ సేవలను గుర్తించి వైద్యశాల తరపున తనను అభినందించిన మానవ హక్కుల సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర వైస్‌చైర్మన్ సురేష్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, న్యాయవాది రామ్మోహన్ పాల్గొన్నారు.

బ్రాండెడ్ రెడీమేడ్ దుస్తుల తయారీ గర్వకారణం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఆదిత్య బిర్లాక్ సంబంధించి ప్రస్తుతం ఎపి కార్లలో తాత్కాలిక భవనాల్లో దాదాపు 500 మంది మహిళలతో ఉత్పత్తి ప్రారంభించారని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లూయిస్ ఫిలిఫ్, వాన్ హ్యూసెన్, పీటర్ ఇంగ్లాండ్ వంటి బ్రాండ్ల రెడీమేడ్ దుస్తులు ఇక్కడ తయారు చేయడం చాలా గర్వంగా ఉందని పురపాలక ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వారు ఆదిత్యా బిర్లా కంపెనీలో ప్రారంభమైన ఉత్పత్తి ఎలా చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందుల ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా ఆదిత్య బిర్లాను తీసుకొచ్చారన్నారు. ఆదిత్య బిర్లా ఫ్యాక్టరీ మేనేజర్ జయకుమార్ మాట్లాడుతూ కంపెనీ ప్రారంభంలోనే 500 మంది మహిళా ఉద్యోగులతో ఉత్పత్తి ప్రారంభించామన్నారు. ఇది ఆదిత్య బిర్లా కంపెనీ చరిత్రలో ప్రథమమన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్, కంపెనీ హెచ్ఆర్, పిఆర్ఒ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా నాగప్రతిష్టాపన

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుప్పం గ్రామంలో మంగళవారం వైభవంగా నాగ ప్రతిష్ట కార్యక్రమం దేశిరెడ్డి బోర్‌రెడ్డి, లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తిమ్మారెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎర్రగుంట్ల దేశిరెడ్డి రఘురాంరెడ్డి ఉపాధ్యాయుడు నాగలను వితరణ చేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

భావితరాలకు స్వచ్ఛమైన నీటిని అందిద్దాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

భావితరాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని టికెఆర్ జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటిని పొదుపు చేద్దామనే వినూత్న కార్యక్రమాన్ని యాజమాన్యం విద్యార్థులచే నిర్వహించింది. ఈ సందర్భంగా అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులు కలిగిన చోట నాగరికత, సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరుస్తాయన్నారు. నీటిని పొదుపు చేసే మార్గాన్ని విద్యార్థులు సూచించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిసి గురు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు బావులు, చెరువులు, బోరు బావులు, జలాశయాల వంటి నమూనాలను ఏర్పాటు చేసి నీటి పొదుపు ఆవశ్యకతను చక్కగా వివరించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారుచేసిన నీటి వనరులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో సోమవారం ఉదయం తెల్లవారుజామున జరిగిన చిన్న ముగోల గంగులయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుడి పెద్దమ్మ ఓబులమ్మ, గ్రామస్తులు కోరారు. ఆ మేరకు మంగళవారం వారు ఎస్ఐ శ్రీనివాసులును కలిశారు. ఇందుకు ఎస్ఐ స్పందిస్తూ హత్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కఠినంగా శిక్ష పడేలా చేస్తామని తెలిపారు.